
# బ్రతకలేని మనుష్యులు బ్రతుకుతున్న కోరికలు

వేల్లపల్లి వెంకట లక్ష్మీనారాయణ



పొద్దున్నయిదు గంటలయింది. రాత్రి నుంచి చూస్తున్న ఒక అర్జెంటు ఫైలు చివరిసారిగా మళ్ళీ ఒకసారి చూస్తున్నాను. రాత్రంతా ఆ ఫైలు చూస్తూ దాంతో వ్రాస్తూ గడిపాను. తలవేడెక్కింది. కాస్త కాఫీ త్రాగితే రిలీఫ్ వస్తుందన్న ఆశతో వంటింటి వేపు చూశాను. మా పెద్దమ్మాయి యింకా కొట్టునుంచి రాలేదనుకుంటాను. పది నిమిషాల క్రితమే వున్న కాస్త చిల్లరమంది అరవై పైసలు తీసుకుని కాఫీపొడి తీసుకొచ్చేందుకు ప్రక్క వీధిలో వున్న కొట్టుకు వెళ్ళింది. మా ఆవిడ కుంపటిమీద నీళ్లు పెట్టి దొడ్లో అంట్లు తోముతున్నది.

నెలాఖరురోజులు. ఇంట్లో ఒక్కొక్కటీ అయిపోతున్నాయి. మొదటి తారీఖు వచ్చేవరకూ యిలా చిల్లర చిల్లరగా కొనుక్కోవటమే శరణ్యం. ఇలా కాఫీపొడి చిల్లరగా కొనటం ఈ నెలలో రెండోసారి. ఇంకా కనీసం ఒక తడవన్నా కొంటేగాని వస్తులారీఖు రాదు. ఈ లోపల యింకా యేమేమి కొనాల్సి వుంటుందో! బియ్యంమాత్రం ఈ నెలాఖరు వరకూ వస్తయ్యనుకుంటాను. సంసారపు బాధ్యత మోసిన ఈ ఇరవయ్యేళ్ళ అనుభవంలోనూ బియ్యం "ప్రధాన ద్రవ్యం" అనే విషయం తెలుసుకున్నాను. అందుకని బియ్యం నెలకు సరిపడ కొని తర్వాతే మిగతా "సరకులు" కొనటం నాకలవాటు. అలా బియ్యం కొన్నదగ్గర్నుంచే మిగతావి కొందామనుకున్న వాటికంటే కొంచెం తక్కువగా కొనాల్సివచ్చేది. అందుకే నెలాఖరులో యిలా చిల్లరగా కొనాల్సివస్తోంది.

"అమ్మాయి కాఫీపొడి తెచ్చిందండీ" — దొడ్లోంచి మా ఆవిడ కేక...దొడిట...నిచ్చే యీ యిరవై రూపాయల అద్దెకి ఒక విశాలమైన దొడ్డి యింకా యితర త్రాగునీరెక్కడనుంచో సరే! అయినా మాటల్లో భేషజం మాత్రం పోలేదు. ఇంటికి నేస్తులొచ్చినపుడు యిది డ్రాయింగ్ కం బెడ్ రూమ్ అని, వెనకాలది కిచన్ అని

# బ్రతకలేని మనుష్యులు బ్రతుకుతున్న కోరికలు

చెప్తూ వుంటాను. (అమాటకొస్తే ఆ కిచెన్ కూడా కిచెన్ కం బెడ్‌రూమే! మాపిల్లలక్కడ పడుకుంటారు.) ఆ వంటగది ప్రక్కగా పైకప్పు లేని నాలుగడుగుల ప్రదేశాన్ని బాత్‌రూం అని పిలుస్తాం. అక్కడే మా ఆవిడ అంట్లు తోముతోంది. ఆ ప్రదేశాన్నే దొడ్డిఅని పిల్చిందిపైన ఇలావున్న రెండుగదులకీ డ్రాయింగ్‌రూంఅనీ, బెడ్‌రూంఅనీ యింకేవోఅనీ పేర్లుపెట్టి పరిచయం చేస్తూవుంటాం. ఇలాయెందుకు చేస్తున్నామో నాకే అర్థంకాదు ఒక్కొక్కప్పుడు. "రెండు గదుల యిల్లు అని చెప్పుకుంటే సరిపోలేదూ! పరిచితులైన స్నేహితులతో అలానే చెప్తూ వుంటాం. కానీ కొంచెం దూరపుస్నేహితులుగానీ, చుట్టంగానీ వచ్చినప్పుడుమాత్రం బెడ్‌రూం, కిచెన్..." అనే మాటలు నాకు తెలియకుండానే నోట్లోంచి వచ్చేస్తుంటాయ్. ఈ మధ్యతరగతి భేషజం గురించి ఒక్కొక్కప్పుడు ఆలోచిస్తే నాకనిపిస్తూ వుంటుంది— ఇదే మధ్యతరగతి మనుష్యులకి జీవంఅనీ యిదే వాళ్ళ జీవితపరిస్థితికి కారణం అన్నీను. ఈభేషజాన్ని వదలివేసినవాడు అవ్యక్తి ఆ తరగతికి చెందనే చెందడు; ఆ బాధలు పడడు.

"అమ్మాయి కాఫీపొడి తెచ్చిందాండీ?"— దొడ్లోనుంచి మాఆవిడ మళ్ళీ కేక వేసింది.

"ఆహా...యింకాలేదు" అన్నాను.

ఆ చిన్నపిల్ల, పెద్ద మాపిల్లలిద్దరూ ఒంటి పూటబళ్ళవటంచేత యేడుగంటలకేదద్దన్నాలు తిని స్కూళ్ళకెళ్ళారు. చిన్నపిల్లయినా కొట్టుకి దాన్నే పంపించాను. వెళ్ళింది చిన్నపిల్ల. తేవాల్సింది యిరవై పైసల వస్తువు కొట్టతనికీ చిన్న బేరం ఒకంతట కనిపిస్తుందా ... ఇలా చిన్నపిల్లని పంపి దాన్ని వస్తుందనే నిన్న సాయంకాలం ఆఫీసునుంచి వచ్చేటప్పుడే కాఫీపొడి తీసుకు రమ్మని నాతో చెప్పింది మాఆవిడ. నాకు యిరవై పైసలుపెట్టి కాఫీపొడి తేవాలంటే అభిమానం. అవసరంకొద్దీ యీ అభిమానాన్ని కొన్ని సమయాల్లో వదలివేసుకున్నానుగానీ పూర్తిగా చంపుకో లేకపోతున్నాను. నిన్న సాయంత్రం ఆఫీసునుంచొస్తూ కాఫీపొడి తీసుకొద్దామనే అనుకున్నాను. కానీ దార్లో శ్రీకాంత్ కనిపించి తన స్కూటర్‌మీద యెక్కించుకొచ్చాడు శ్రీకాంత్ నేనూ బి.ఎ వరకూ కలిసి చదువుకున్నాం. వాడు [illegible] పుట్టుడుపుట్టింది మధ్యతరగతికుటుంబంలో నయినా అదృష్టం వాడికి పెంపకంరూపంలో వచ్చి హై క్లాసు లోకి లిఫిచ్చింది. అలాంటి శ్రీకాంత్ నాకు వాడి స్కూటర్‌మీద లిఫిచ్చాడు. అందులోనూ నెలాఖరు రోజులు, నాకు యేనుగెక్కినంత సంతోషమయ్యింది బస్సు ఛార్జీ యిరవై పైసలు కలిసొచ్చినందుకు. ఆ యిరవై పైసల్తో కాఫీపొడి కొనుక్కోవచ్చుమరి... ఒక పచారీ కొట్టుదగ్గిర స్కూటర్ ఆపించి కాఫీపొడి కొందామనుకొన్నాను కానీ రెండునెలల్కితం జరిగినసంఘటనగుర్తుకొచ్చి అప్రయత్నం మానుకున్నాను. రెండునెలల్కితం ఒకసారి శ్రీకాంత్ స్కూటర్‌మీదేవస్తూ దార్లోదిగి యేభైగ్రాముల కాఫీపొడి కొనుక్కున్నాను. నా చేతిలో కాఫీపొడి పొట్లం చూసి శ్రీకాంత్ ..

"మూర్తీ ...కాఫీపొడి చిల్లరగాకొంటే చాలా నష్టంవస్తుంది. కావాల్సింది ఒక్కతడవ రెండు మూడు కిలోలు కొనుక్కుంటే నయం..." ఎకానమిస్ ఆఫ్ లార్జ్ స్కేల్...తెలియదూ! అన్నాడు నవ్వుతూ.

(ఎందుకు తెలియదు నాయనా!...నేనూ బి. ఎ. వెలగబెట్టాను. అర్థశాస్త్రం చదువుకున్నాను అయినా యీమాత్రానికి అర్థశాస్త్రం చదవాలా! కాస్త జ్ఞానంవుంటేచాలు...అయినా దరిద్రుడూ! దేనికయినా డబ్బుండాలా నాయనా! అదుంటేనే వున్నజ్ఞానాన్ని వుపయోగించుకోవచ్చు పైగా అదుంటే అజ్ఞానంతోకూడా బతకొచ్చు!)

ఇదంతా చెప్పుదామనుకున్నానుగానీ అభిమానం అడ్డొచ్చి మానేశాను.

"ఒరేయ్! ఈ కాఫీపొడి వుంది చూశావ్, దానిటేస్టు వేస్టు చెయ్యకుండా కాపాడేటంత బుద్ధి తక్కువ యింకోటిలేదు. నిన్ననే వేయించగా పరిపోతుందిగదా అని నాలుగు కిలోలు తీసుకెళ్ళాను (మరి నాకు మూడుకిలోలే కొనుక్కుంటాట్ట!) కాఫీ నోట్లో పెట్టుకోలేకపోయామంటే నమ్మ. ఇదేదో కొత్త బ్రాండట; ఎట్లా వుందో చూసి తర్వాత తీసుకుందామని ఇప్పుడే కాస్త తీసుకొచ్చాను. ఇంకో నాలుగు కిలోలు వేస్టు చెయ్యడానికి నాదగ్గర డబ్బుల్లేవు బాబూ! యేదో బీదవాణ్ణి" అన్నాను నవ్వుతూ.

దీందుంపతెగ! "డబ్బుల్లేవు" అన్న ఆమాట అనటంలోనే యథాతథంగా ధ్వనిత లేదులా వుంది. సందర్భాన్నిబట్టి, అన్నవాడి అంతస్తునిబట్టి దాని అర్థంమారుతుందనుకుంటాను, టెరిలిన్ ప్యాంటువేసుకున్న వాడు "యింకా టెరిలిన్ ప్యాంట్లు కొనేందుకు డబ్బుల్లేవుబాబూ" అంటే డబ్బుల్లేవనే అర్థం రాదుట, అదేమాట కాటన్‌ప్యాంటు వేసుకున్నవాడు అంటే నిజంగానే డబ్బుల్లేవు అన్న అర్థం వస్తుందిట. ఈ విషయం నెమ్మదిమీద గ్రహించాను. అందుకే అభిమానాన్ని ఖూనీ చెయ్యాల్సిన పరిస్థితుల్లోంచి అవలీలగా బయటపడుతూ వుంటాను. నేనే అనేవిటి లెండి! ఈ కిటుకులు ఈ మధ్యతరగతిలోని ప్రాణులందరికీ చాలా తేలిగ్గా కట్టుపడతాయ్. ఇప్పుడు వేస్టుచెయ్యటం యిష్టంలేనట్టు మాట్లాడాను. లేకపోతే కాఫీ టేస్టుగురించి నేను మాట్లాడ్డం యేవిటి!! నిజం చెప్పాలంటే నాకు యే కాఫీ అయినా బాగానే వుంటుంది. కొట్టుకు వెళ్ళికూడా ఒక యాభైగ్రాముల కాఫీపొడి యివ్వమంటానుకాని బ్రాండుపేరు చెప్పను. కొందరు "ఆ హోటల్లో బాగుంటుంది... ఫలానా హోటల్లో బాగుండదు" అంటారు. నా కేవిటో అన్నిచోట్ల బాగానే వుంటుంది...

... మా అమ్మాయొచ్చింది. ఆ వెట్టికే మా ఆవిడ డ్రాయింగురూంలోకొచ్చింది. పిల్ల చేతిలోంచి పొట్లం తీసుకుంటూ—

"ఇదేంటి మరీ యింతే యిచ్చాడూ! కరువంతా వీడిమొహాన్నే వున్నట్టుందే" అంది మా ఆవిడ. మా ఆవిడకు సమాధానం చెప్పకుండా మా అమ్మాయి—

"నాన్నగారూ! మండ్రావయ్యగారు పోయార్ట" అంది.

"అయ్యయ్యో! యెప్పుడమ్మా!" అన్నాను అప్రయత్నంగా లేచి నిలబడ్తూ. లోపలకు వెళ్ళిపోతున్న మా ఆవిడ "నారాయణ" అంది అక్కడే నిలబడ్తూ. "పొద్దునట... ఆ యింటి ముందంతా మనుషులున్నారు" అంది మా అమ్మాయి. దండెంమీదున్న చొక్కాతీసి వేసుకుంటూ "యిప్పుడే అటెళ్ళివస్తాను" అన్నాను మా ఆవిడతో.

త్వరలో
ప్రఖ్యాత రచయిత
శ్రీ పాలగుమ్మి పద్మరాజు నవల
'రామరాజ్యానికి రహదారి'
ప్రారంభం!

"ఉండండి ..కాఫీ తాగేసి వెళుదురుగాని" అంటూ లోపలికి వెళ్లింది మా ఆవిడ.

సుందరరామయ్యగారితో నాకు కొద్దిపాటి పరిచయం వుంది. సన్నిహిత స్నేహితులం గాక పోయినా యెప్పుడు యెదురుపడినా క్షేమసమాచారాలడుగుతూ రెండు మూడు నిమిషాలు మాట్లాడుకునే స్నేహం మాది. సుందరరామయ్యగారు అద్దెకుండే యిల్లు మా ప్రక్కవీధిలోనే వుంది. ఆయన ప్లీడరు గుమాస్తా. వయస్సు దాదాపు యేభై సంవత్సరాలుంటుంది. ప్లీడరు గుమాస్తాగా వచ్చే మూడు యాభై రూపాయలుగాక ప్రయివేట్లు చెప్పుకుంటూ పైన వంద రూపాయల్దాకా సంపాదించేవాడు. ఈ రెండు వందల యాభైలోనే ఆయన యిల్లు గడవాలి. సంసారం పెద్దది. ఆరుగురు పిల్లలు. నలుగురు హైస్కూల్లోనూ, మిగతా యిద్దరూ యెలిమెంటరీ స్కూల్లోనూ చదువుకుంటున్నారు. పెళ్లికెదిగొచ్చిన పిల్లలు యెవ్వరూ లేరు. ఆయన దురదృష్టమో యేమో గానీ హైస్కూల్లో చదివే పిల్లలు ఒక్కొక్కళ్లూ ప్రతి తరగతి రెండు మూడు తడవలు చదువుతున్నారు. ఇంత పెద్ద కుటుంబాన్ని ఆయన తెచ్చే ఆ కొద్ది సంపాదనతోనూ నెట్టుకువచ్చేవారు. అప్పుడప్పుడూ నేను ఆయన యింటికి వెళ్ళటంగానీ, ఆయన మా యింటికి రావటం గానీ జరుగుతూ వుండేది. కానీ మేము తరచు కల్సుకునేదీ, మాట్లాడుకునేదీ కూరల మార్కెట్టు నుంచి వచ్చేటప్పుడుగానీ, మార్కెట్టుకు వెళ్ళేటప్పుడుగానీ మాత్రమే. నా సంసారపు బాధలు నాకున్నా ఆయనంటే నాకు ఒకరకమైన సానుభూతి, జాలి వుండేవి. ఆయనంటే నాకు ప్రత్యేకమైన అభిమానం.

సుందరరామయ్యగారిని పదిరోజుల క్రితం చూశాను. తర్వాత మళ్ళీ ఆయన నాకు కనిపించలేదు. రెండు మూడు రోజుల క్రితం ఆయనకు జ్వరం అని విన్నాను. వెళ్ళి చూసివద్దామని అనుకున్నానుగానీ యింతవరకూ వెళ్ళటం పడలేదు. మామూలు జ్వరమే గదా అనుకున్నాను. ఇంతలోనే మనిషిని తినేస్తుందనుకోలేదు.

కాఫీ త్రాగి ప్రక్కవీధిలోకి బయల్దేరాను. సుందరరామయ్యగారి యింటిముందు అయిదారుగురు మనుష్యులు నిలబడివున్నారు. సుందరరామయ్యగారి పిల్లలు అరుగుమీద కూర్చున్నారు...శవాన్ని రోడ్డుమీదుంచారు. ఆ యింటాయన అర్ధరాత్రి నుంచి ఆ జాగ్రత్తలోనే వున్నాడుట. సుందరరామయ్యగారిభార్య యింట్లో వుంది. నిమిషానికోసారి గుండెలు పగిలేలా యేడుస్తున్న ఆమె యేడుపు వినిపిస్తోంది. ఎవరో ఆడవాళ్లు అనునయ వాక్యాలు చెపుతున్నారు. పిల్లలు బిక్కుబిక్కుమంటూ వచ్చిన మనుష్యులవంక చూస్తున్నారు. సుందరరామయ్యగారి పెద్దబ్బాయి దగ్గర కెళ్ళి అనునయిస్తూ ధైర్యంగా వుండమని చెప్పి అమ్మను వోదార్చమని లోపలికి పంపించాను.

రోడ్డుమీదకు వచ్చి నిలబడ్డాను. ప్రక్కనే గోవిందయ్యగారున్నారు. గోవిందయ్యగారికి దాదాపు అరవైయేళ్లుంటయ్. పెళ్ళిచెయ్యాల్సిన ఆడపిల్లలింకా ముగ్గురున్నారు. ఉన్న ఒక్క కొడుక్కి బొంబాయిలో వుద్యోగం. మూడొందలొస్తాయనుకుంటాను. అందులో ప్రతినెలా వంద రూపాయలిక్కడకు పంపుతూ వుంటాడు. ఇదీ గోవిందయ్యగారి ఆదాయం. దీంట్లోనే నెలంతా గడుపుకోవాలి. ప్రతినెలలోనూ చివరి వారం బియ్యం అప్పు చెయ్యందే గడవదు. ఈ వీధిలో అన్ని యిళ్ళల్లోనూ చివరివారం బియ్యం అప్పు చేయటం అయింతర్వాత అప్పుడప్పుడూ ప్రక్క వీధిలోని మా యింటిక్కూడా వస్తూవుంటారు. నెలలో రెండు మూడు రోజులు భార్యాభర్తలిరువురూ వుపవాసాలు చేస్తూ వుంటారు పాపం, జాలి పడటం తప్పించి యేమి చెయ్యలేని అసమర్థత నాది.

మొదటి తారీఖు వచ్చినప్పటి నుంచీ మనియార్డరు తెస్తాడని పోస్టుమన్ కోసం యెదురు చూస్తూ కూర్చోవటం గోవిందయ్యగారి కున్న కొద్దిపాటి అలవాట్లలోనూ ముఖ్యమైనది. మనిషి మాత్రం తన బీదరికాన్ని బయటపెట్టుకోడు. బియ్యం అప్పు తెచ్చేటప్పుడు కూడా సామాన్యంగా పేదరికం బయటపడకుండా వుండేట్లు చూస్తారు గానీ ఆ ప్రయత్నాలు అంతగా ఫలించవ్. పోస్టుమేన్ మధ్యాహ్నం ఒంటిగంటకొస్తే అప్పటికప్పుడు వెళ్ళి బియ్యం తెచ్చుకుని వండుకు తిన్న రోజులు గోవిందయ్యగారింట్లో చాలా ఎక్కువ. నెల చివరి రోజుల్లో గోవిందయ్యగారితో మాట్లాడే వారికెవరికైనా ఆయన వుపవాసాలు చేస్తున్నాడని యిట్టే అర్థమవుతుంది.

కాసేపు అక్కడ నిలబడిన తర్వాత ప్రక్కనే వున్న గోవిందయ్యగారితో అన్నాను — "దగ్గర బంధువు లింకా యెవరైనా రావాలా?" అని

"లేదండీ... దహనానికి యేర్పాట్లు చెయ్యొచ్చు. ఇప్పుడే ప్లీడరు రమాకాంతరావుగారొచ్చి రెండొందల రూపాయలు యీ తంతు పూర్తి చేయించటానికి యిచ్చి వెళ్ళారు" అన్నాడు గోవిందయ్య గారు.

"నేనిప్పుడే ఆఫీసుకెళ్ళి వస్తాను. తీసుకు వెళ్ళేసరికి పన్నెండు గంటలవుతుందనుకుంటాను" అని యింటి వేపుకు బయల్దేరాను.

ఆఫీసుకు శలవు పెడదామనుకుంటున్నాను గానీ అర్జెంటు ఫైలు ఆవేళ ఆఫీసరు గారికి తప్పకుండా ఇవ్వాల్సి రావటంతో శలవు పెట్టటానికి వీలుకాలేదు. అన్నం తినబుద్ధికాలేదు. కాఫీ త్రాగి అర్జెంటు ఫైలు తీసుకుని ఆఫీసుకు బయల్దేరాను.

ఆఫీసరుగారు పదకొండు గంటలకు వస్తారని తెల్సింది ఫైలు యిచ్చేసి, పర్మిషన్ తీసుకుని యింటికి వద్దామనే వుద్దేశ్యంతో నా సీట్లోకి వెళ్ళి కూర్చున్నాను. మనస్సు నిలకడగా లేక పని చెయ్య బుద్ధికావటం లేదు. సుందరరామయ్యగారే కళ్ళెదుట కదలసాగారు. ఆయనను తలుచుకునేసరికి నా కళ్ళు చెమర్చాయి. ఆయన పని


రు 3,000 గెలవండి!
ఆంధ్ర సాహితీ పదావళి నెం. 5
[సుప్రీంకోర్టు తీర్పు ననుసరించి నడుపుచున్న సాహిత్య పోటీ]
కూపను 1 రు 1-00 5 కూపనులు రు. 4 మాత్రమే
ముగింపు తేదీ 10-3-71 సొల్యూషను 15-3-71
ఆంధ్రజ్యోతి, ఆంధ్రపత్రిక డైలీలు చూడండి విజేతలందరికి బహుమతి సొమ్ము 25-3-71 నుండి 31-3-71 వరకు M O ద్వారా పంపబడును.

ఫోన్ నెం. 61 రామవరం
ఆల్ కరెక్టుకు రు. 2,000
1 తప్పుకు రు. 700
అందరికంటె ఎక్కువ కూపనులు పంపువారికి 1 వ బహుమతి రు. 200, 2 వ బహుమతి రు. 100. క్లూలు 6 మాత్రమే

ఆధారములు: 1) మనిషన్న తర్వాత పజ్జం/కృ[illegible]జం ఉండాలి. 2) మగవాడు త్రాగుబోతు/జూదరి అయితే అది సహించగలిగే శక్తి ఆడదానికి ఉండకూడదు. 3) కష్టాలు/కలహాలనేవి శాశ్వతంగా నిలవవు. 4) విమర్శ/ప్రశ్న ప్రగతికి పంచప్రాణాలు. 5) జబ్బు/తప్పు లేని వారు ధరణిలో లేరు. 6) మనసు/సంగీతం ఆత్మానందాన్ని కలిగిస్తుంది.

నిబంధనలు: 1) ఆధారముల సహాయముతో మీరు కరెక్టు అనుకున్న పదములు తెల్ల కాగితముపై వరుసగా వ్రాసి పంపవచ్చును. ఒకరు ఎన్ని కూపనులనైనా పంపవచ్చును. 2) కూపనులరుసుం M.O. ద్వారా పంపుతూ M.O. రశీదు కూపనులకు జతపర్చి పంపవలెను. 3) M.O. రశీదు జతపర్చని కూపనులు పరిశీలించబడవు. 4) ముగింపు తేదీని కూడా మీరు పోస్టు చేయవచ్చును. కాని 13-3-71 తర్వాత మాకు చేరే కూపనులు పరిశీలించబడవు. 5) మేనేజ్‌మెంటువారిదే తుదినిర్ణయం. 6) విజేతల లిస్టుకు, కొత్త కూపనులకు 20 పైసల స్టాంపు అంటించిన కవరు పంపవలెను మీ కూపనులు, మనియార్డర్లు ఈ క్రింది అడ్రసుకు పంపవలెను. ఆంధ్ర సాహితి పదావళి నెం. 5
రామవరం [RAMAVARAM] వయా: వెల్లూరు తూ॥ గో॥ జిల్లా. (ఆం. ప్ర)

# బ్రతకలేని మనుష్యులు బ్రతుకుతున్న కోరికలు

పోయాడని కాదు: మనిషికి చావు సహజం, కాని అయిదేళ్ళుగా ఆయన కోరుకుంటున్న ఒక్క కోరిక తీరనేలేదు. అలాగని ఆయనకున్న కోరికేమంత పెద్దదేం కాదు. సుందర రామయ్యగారు మేడలు కొనాలను కోలేదు: కార్లు కొనాలనుకోలేదు. అంతే కాదు ఖరీదైన బట్టలు వేసుకోవాలని కోరుకోలేదు ఆయన కోరుకున్నదల్లా ఒక్క రెండు వందల రూపాయలు ... తనకొచ్చే రెండు వందల యాభై రూపాయలు గాక మరొక్క రెండు వందల రూపాయలు యెక్కువగా వస్తే మనిషిగా బ్రతుకుదామని ఆశపడ్డాడు. ప్రతినెలా రెండువందల రూపాయలు యెక్కువ ఆదాయం రావాలని కాదు ఆయన కోరుకున్నది. ఏ ఒక్క నెలలోనైనా ఆ నెలకొచ్చే రెండు వందల యాభై రూపాయలు గాక మరొక్క రెండు వందల రూపాయలు వస్తే బాగుండునని ఆయన కోరుకున్నాడు. ఈ కోరిక దాదాపు అయిదేళ్లుగా ఆయనలో ఉండిట ... అయిదు సంవత్సరాల క్రితం ఆయన సంపాదన నూటయాభై రూపాయలే... అప్పుడు ఆయనకోరిక మరొక్క నూటయాభై రూపాయలు యే ఒక్క నెలలోనైనా వస్తే బాగుండునని. ఈ అయిదేళ్ళల్లోనూ ఆయన కోరిక తీరటానికి కావలసిన సొమ్ము నూటయాభై నుంచీ రెండువందల రూపాయలకు పెరిగింది.

సుందరరామయ్యగారు యీనాడు చనిపోయాడు. ఆయన కోరికమాత్రం తీరలేదు.

రమాకాంతరావుగారు అంత్యక్రియల కోసం రెండొందల రూపాయలు యిప్పుడిచ్చారు. ఈ డబ్బు సుందర రామయ్యగారు బ్రతికివున్నప్పుడు యిచ్చివుంటే ఆయన తన కోరిక తీర్చుకునే వారు. మనుష్యులమీద ప్రేమగానీ, సానుభూతి గానీ వాళ్ళు బ్రతికున్నప్పటికంటే చనిపోయిన తర్వాత యెక్కువ అవుతుంది కాబోలు. జీవచ్ఛవం మాదిరి బ్రతుకుతూ యెదురుగావున్నప్పుడు సుందరరామయ్యగారంటే అంత సానుభూతి రమాకాంతరావుగారికి కలగలేదు. అదీ గాక సుందరరామయ్య గారు తన కోరిక గురించి ఆయనతో చెప్పివుండరు. నాతోనైనా ఏదో ఒక సారి మా కష్టసుఖాల గురించి చెప్పుకునేటప్పుడు తన కోరికగురించి చెప్పాడు.

ఇంతకూ సుందరరామయ్యగారి కోరికయిది– ఆయనకొచ్చే రెండొందలయాభై రూపాయల్లో పిల్లల ఫీజులకీ, అద్దెకూ కలిపి యాభై రూపాయలు పోనూ మిగతా రెండొందల రూపాయలూ పచారీ కొట్లో యిచ్చేందుకూ, పాలకి యిచ్చేందుకూ సరిపోయేవి. పచారీకొట్లో నెలంతా అప్పుతీసుకునే వాళ్లు. ప్రతినెలా పదో, పాతికో పచారీకొట్లో తక్కువ యివ్వటం జరుగుతూవుండేది. మళ్లీ ఆ కొట్లోనే అరువుతీసుకోవటం, అతగాడెంతధర వేస్తే అంతకి ఒప్పుకోవటం–యిదీవరస. ఇచ్చే డబ్బు యిస్తున్నా పచారీకొట్టతని దయాధర్మం మీద బ్రతుకుతున్న 'ఫీలింగ్" సుందరరామయ్యగారికుండేది. అందుకే నెలమొదట్లో ఆ కొట్లో బాకీ పూర్తిగాతీర్చి, యింకొక్క రెండువందలు పెట్టి అకొట్లోగాని, యింకొకకొట్లోగాని బేరం ఆడుతూ, నాణ్యం పరిశీలిస్తూ వస్తువులు కొనుక్కోవాలని సుందరరామయ్యగారి ఆశ. దీనికి ఆయనకొచ్చే రెండువందలయాభై రూపాయలుగాక మరొక్క రెండువందలు యెక్కువగా యేఒక్క నెలలో వస్తేచాలు. వీటికోసం ఆయన అయిదుసంవత్సరాలనుంచీ తపస్సు చేశాడు. కొన్నాళ్లు రాత్రిళ్లు ప్రయివేట్లుగాక యేదో కొట్లో లెక్కలుకూడా చూసేవాడు ఇలా పని చేస్తూ ఆరోగ్యం పాడుచేసుకోవటంవల్ల ఆకొట్లో లెక్కలద్వారా వచ్చినడబ్బు మందులకి సరిపోయేది.

ఆ రోజు నాకిప్పటికీ బాగాగుర్తు ప్రొద్దున యేడు గంటలకి సుందర రామయ్యగారు మాయింటికొచ్చారు. 'మూర్తిగారూ! మీయింట్లో యింగ్లీషు డిక్షనరీ వుందా' అంటూ ప్రయివేటు పిల్లలకి ఇంగ్లీషుపాఠాలు చెప్తూవుంటారుకదా కావాల్సి వచ్చిందేమోనని నేను యెందుకండీ! అనకుండానే మాయింట్లోవున్న ఛాంబర్సు డిక్షనరీ యిచ్చాను. సుందర రామయ్యగార్ని సాగనంపుతూ నేనుకూడా రోడ్డు మీదకొచ్చాను. మాయింటి యెదురుగావున్న యింట్లోవున్న ఆవిడ పాలమనిషిని కేకవేస్తోంది. పాలమనిషి రోజు రోజుకి పాలల్లోనీళ్లు మరీఎక్కువగా కలుపుతోందిట. ఆరోజు నీళ్ళు మరీ ఎక్కువగా కలిపిందిట.

"ఈ పాలు తీసుకోను ... ఇవ్వాళనుంచీ మానేస్తున్నాం! యెన్నాళ్ళనియిట్లా... అయ్యగారు నిద్రలేవాక వచ్చి యింతవరకూ రావాల్సినడబ్బు తీసుకుపో' అనిఆవిడ చరచరా యింట్లోకెళ్ళింది.

ఆ' అయ్యగారు ఒక ప్రయివేటు కంపెనీ బ్రాంచీ మేనేజరు... సుందర రామయ్యగారు వాళ్ల పోట్లాట వింటూ రోడ్డుమీద నిలబడ్డాడు. ఈ అరుపుల్లో యీయనకింత ఆసక్తియేమిటా! అనుకున్నాను.

'ఏమిటండీ! అంత విడ్డూరంగా చూస్తున్నారు! అన్నాను.

'విడ్డూరం కాదా మాష్టారూ! నేనీజన్మలో మీయెదురింటి వాళ్ళలాగా చెయ్యగలనాఅని ఆలోచిస్తున్నాను. మాపాలమనిషికూడా రోజూపాలల్లో నీళ్ళు కలుపుకొస్తూనే ఉంటుంది. 'ఇదేమిటని గట్టిగా అనటానికి భయం. తనే మానేస్తానని అంతవరకూ అయిన డబ్బులు యివ్వమంటే నెలమధ్యలో ఎక్కడ్నుంచి తేవటం?... పోని వస్తుకి యింకో పాలమనిషి దగరకు మారుద్దామంటే నాకేమో మూడు నాలుగు తారీఖులకు గానీడబ్బురాదు. అప్పటికే నెలపైన మూడు నాలుగు రోజులు గడుస్తాయ్. నెలపైన మూడు రోజులకి కలిపి ఒక్కసారి యివ్వాలంటే ఎంతో కష్టంగా ఉంటుంది. అందుకనే యెట్లాపోస్తున్నా వాళ్లదగ్గిరే మాట్లాడకుండా పోయించుకోవటం. ఇదండీ నాజీవితం... ఎక్కడన్నా రెండొందలు అప్పుగనయినా దొరికితే బాగుండును. అయినా నాబోటివాడికి అప్పెవరిస్తారు? ఇచ్చినా మూడేళ్లు యెందుకాగుతారు. నేను నెలకు అయిదు రూపాయలకన్నా యెక్కువ తీర్చలేనుగదా... ఏదిటో లెండి ... ఈ "క్విజ్"లో వన్నా కలిసొస్తుందేమో చూడాలి" అన్నాడు.

అప్పుడర్థమయింది సుందరరామయ్యగారు డిక్షనరీ యెందుకు తీసుకున్నాడో.

"అబ్బే .. యివన్నీ యెందుకండీ? డబ్బుదండగ" అన్నాను.

డబ్బుదండగ లేదులెండి ... వీటికి యెంట్రీ ఫీజులేదు ... ఈ పుస్తకంకూడా మా స్నేహితుడు కొన్నది. దాంట్లోంచే యీ కాగితం తీసుకున్నాను. ఇకపోతే డిక్షనరీ మీది. నేను ఖర్చు చేసేదేంలేదు... అయినా మీ పిచ్చిగాని... నా దగ్గర దండగచేస్తానికక్కూడా డబ్బుందిటండీ!! అవసరాలకే లేక ఛస్తుంటేను." అన్నాడు నవ్వుతూ.

నేనేమీ మాట్లాడలేదు. అంత పేదరికంలోనూ నవ్వుతూవుండే ఆయనతీరు నాకు ఆశ్చర్యం కలిగించేది.

నా ప్రావిడెంటు ఫండులోంచి రెండొందలు తీసి సుందరరామయ్యగారి కిద్దామా అన్న ఆలోచన నా కప్పుడప్పుడూ వచ్చేది. కానీ పురుళ్ళనీ, పుణ్యాలనీ అప్పుడప్పుడూ వచ్చే నాయిబ్బందులు నాకున్నాయ్. ఉన్న ఆ కాస్త ఆధారం యిట్లా వుపయోగించేందుకు నాకు ధైర్యం చాలలేదు. నా బాధలు నాకున్నాయ్. అందువల్లనే సుందర రామయ్యగారు తన కోరిక నెరవేర్చుకునేందుకు

దీర్ఘ రోగులకు ఉత్తమ వైద్యము



హస్త ప్రయోగం, అవయవము చిన్న దిగుట. అవసరకాల ముందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వం, ఉబ్బసము (దమ్ము), బోదకాళ్ళు కుష్ఠు, బొల్లి, చర్మవ్యాధులు, కడుపునొప్పి చెవుడు, పోష్టుద్వారాకూడా చికిత్స చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల

డాక్టరు పి. కుమారస్వామి దేవర,

ట్రావెలర్సు బంగళా రోడ్, తెనాలి.

చేస్తున్న సంరంభంలో ప్రేక్షకుడిగా మాత్రం మిగిలిపోయాను.

ఈ "క్విజ్" పోటీల్లో సుందరరామయ్యగారి కేమీ లాభించలేదు. దేశం మొత్తంమీద వువ్వెత్తుగా లేచిపడిన రాష్ట్ర లాటరీలు సుందర రామయ్య దృష్టికి వచ్చియుంటయ్‌గానీ ఆయన రూపాయి పెట్టి టిక్కెట్టుకొనే స్థితిలో లేడు. అందుకని వాటిని గురించి యెప్పుడూ నాతో చెప్పలేదు.

కొన్నాళ్ళ తర్వాత ఒక రోజున మార్కెట్టు నుంచి వస్తుంటే సుందరరామయ్యగారు కలిశారు. అవీ యివీ మాట్లాడిన తర్వాత సుందరరామయ్యగారు—

"మూర్తిగారూ! కథలురాస్తే యీ పత్రికల వాళ్ళు డబ్బెంతిస్తారో మీకు తెలుసా?" అన్నాడు.

నాకు కథలు వ్రాసే అలవాటు కాదుగదా ఆఖరికి చదివేందుకు తీరికకూడా లేదు. నా ఫైళ్ళతోనే తలమునకలవుతోంది నాకు. యింకా కథలు వ్రాసేందుకు టైము కూడానా! టైమున్నా వ్రాసే శక్తి కూడా లేదు.

"నాకు వాటినిగురించి అంతగా తెలియదు గానీ, మా ఆఫీసులో ఒకతనున్నాడు. అప్పుడప్పుడూ రాస్తూవుంటాడు, అతన్నడిగి చెపుతాను అన్నాను.

మా ఆఫీసులో వరసింహం అని ఒకతనున్నాడు. చాలా కథలు వ్రాశాడు. అందులో రెండుమూడు ప్రచురించారు. మిగతావి తిరిగొస్తూ వుంటాయ్. రచయితగా అతన్ని పాఠకలోకం అంతగా గుర్తించిందో లేదోగానీ మా ఆఫీసు మాత్రం కొంతవరకు గుర్తించింది. అతన్ని రచయితగా గుర్తించని యిద్దరి ముగ్గురిముందు రచయితనని అతనే గుర్తుచేస్తూ వుంటాడు. ఎల్లప్పుడూ వంటె, మరకతనలగని సిల్కులాల్చీ వేసుకుని చేతిలో సిగరెట్టు పెట్టెతో ప్రత్యక్షం అవుతూ వుంటాడు...... అతన్ని కనుక్కొనే కథలకెంత డబ్బొస్తుందో తెలుసుకుంటానని సుందర రామయ్యగారితో చెప్పాను.

"తప్పకుండా కనుక్కోండి" అన్నాడు సుందరరామయ్యగారు ఆ రోజు మేము మా వీధిలో విడిపోయేటప్పుడు.

ఆ మర్నాడు వరసింహాన్ని అడిగాను. అతడుచెప్పిన దాని సారాంశం యిది: కథ కెంతొస్తుందో ఖచ్చితంగా చెప్పలేదుగానీ మామూలు కథలు వ్రాసేకంటే కథల పోటీకి వ్రాస్తే బహుమతివస్తే చాలా డబ్బొస్తుం దన్నాడు అన్నీ చెప్పి —

"అసలివంతా యెందుకు? ఒక సినిమాకి రాయమన్రాదూ బోల్డు డబ్బొస్తుంది. ఇప్పుడేనా పనిమీదే వున్నాను" అంటూ చెప్పుకుపోసాగాడు.

అతగాణ్ణిట్లా వొదిలేస్తే లాభంలేదు. అట్లా చెప్పుకుపోతూనే వుంటారు. ఇంతలో సిగరెట్టు కూడా వెలిగించాడు. ఇక వింటూవుంటే లాభం లేదనుకుని —

"అదికాదు నరసింహం!......కథకి యే భై రూపాయలన్నా వస్తయ్యా" అన్నాను.

"రావచ్చు" అన్నాడు.

ఆ విషయమే మర్నాడు సుందరరామయ్య గారితో చెప్పాను. తర్వాత కొన్నాళ్ళకి సుందర రామయ్యగారు మళ్ళీ కలిశారు. ఎప్పుడైనా వీలుంటే డబ్బులు రావచ్చో మాట్లాడారు. అందులో కథలు వ్రాయటం ప్రసక్తిరాలేదు. దాంట్లో కూడా ఆయనకి కలిసి రాలేదనుకుంటాను.

బ్యాంకులు జాతీయంచేసిన ఒక నెల తర్వాత సుందరరామయ్యగారు ఒక తడవ కలిపించాడు.

"మూర్తిగారూ! జాతీయంచేసిన బ్యాంకులు చిన్నకారువాళ్ళకి డబ్బుసహాయం విరివిగా చేస్తయ్యట..., ఇందిరా గాంధీ గారూ అంటు న్నారు. నాకో రెండొందలు అప్పుయిస్తారేమో,, దీర్ఘ వాయిదాలమీద నెమ్మదిగా తీర్చుకోగలము,, అన్నాడు.

"చెప్పలేమండి ... ఇందిరాగాంధీ గారు చిన్న చిన్న షాపులు పెట్టుకునేందుకు. రిక్షాలు కొనుక్కునేందుకు అప్పులు యిచ్చే అవకాశాల గురించి ఆలోచిస్తున్నారని వినికిడి. పూర్తిగా కంజప్షన్ కి యిచ్చేందుకు వీలవుతుందో లేదో" అన్నాను.

"పోనీ మీరే ఒక చిన్నషాపు పెట్టేందుకు అప్పు తీసుకోరాదూ... షాపుమీద కొన్నాళ్ళల్లో బోల్డు డబ్బు సంపాదించొచ్చు" అన్నాను మళ్ళీ...

దీర్ఘంగా ఆలోచించి "చూడాలి" అన్నాడు సుందరరామయ్యగారు.

తర్వాత మేము మామూలుగా కలుసుకుంటూనే వున్నాంగానీ మా మధ్య చెప్పుకోదగ్గ విషయాలేం చర్చలోకి రాలేదు. ఆయన వేసుకున్న పథకాలేవీ లాభించలేదు. ఆయన చని పోయాడు. ఆయన కోరికమాత్రం తీరలేదు.

* * *

ఆఫీసరుగారికి ఫైలిచ్చి నేను సుందరరామయ్య గారింటికి వెళ్ళాను. అంతా సిద్ధం చేశారు శవాన్ని లేవదీశారు. నేనూ శవవాహకులవెంట వూరిబయటకు బయల్దేరాను. నడుస్తూ సుందర రామయ్యగారి జీవితం మననం చేసుకోసాగాను. వాళ్ళ పెద్దబ్బాయిని యేదో చిన్నపనిలో ప్రవేశ పెడితే ఆయన అంతగా దబ్బుకు యిబ్బంది పడకపోను. కానీ పిల్లలందరికీ పై చదువులు చెప్పించాలని తాపత్రయం. మధ్యతరగతిలోని చివరిమెట్టుమీదున్న మనుష్యులందరికీ యిదే తాపత్రయం. భగవంతుణ్ణి తల్చుకుంటూ—

"భగవాన్! ఈ మధ్యతరగతివాళ్ళకి నిష్కృతిలేదా? ఏదో "స్టేటస్" వుందన్న భ్రమ! ఆ భ్రమతో యెన్నోబాధలు పడటం; బాధలు పడుతూ "స్టేటస్" నిలబెట్టుకుంటున్నామన్న భ్రమలో పడటం— యిదీ మధ్యతరగతి మనిషి గతి. మామీదేమాత్రం దయవునా ఈ త్రిశంకు స్వర్గాన్ని నీ సృష్టిలోంచే తొలగించు" అని ఒక్కక్షణం కళ్ళుమూసుకున్నాను.

బ్రతకలేని మనుష్యులకు ప్రతినిధైన సుందరరామయ్యగారు కాలిపోతున్నాడు. ఆయన కోరికమాత్రం తీరలేదు. బ్రతకలేని మనుష్యుల్ని పట్టుకుని సుదీర్ఘంగా బ్రతుకుతున్న కోరికలు అనంతంగా వున్నయ్. మంటలు మందంగా లేస్తున్నయ్. ఆ పొగలమధ్య సుందరరామయ్య గారి రూపం లీలగా కనుపిస్తోంది.

"మూర్తిగారూ!" సుందరరామయ్యగారి పిలుపు అది.

"మూర్తిగారూ! రమా కాంతరావుగారిచ్చిన రెండొందలు యిలా ఖర్చుపెడుతుంటే చూస్తూ వూరుకుంటున్నారా? నా కోరికేమిటో మీకు తెల్సుగా? ఆరెండొందలిలా మా పెద్దబ్బాయికిచ్చి నే కొనాలనుకున్నవిధంగా యిష్టంవచ్చిన కొట్లో బేరంచేస్తూ నెలకంతా కావల్సిన వస్తువులు కొనుక్కోమని చెప్పలేక పోయారుటండీ .. నా శరీరాన్ని మున్సిపాలిటీ వాళ్ళకి అప్పగిస్తే సరి పోయేదిగా...

నా చెంపమీదుగా రెండు వేడి కన్నీటిబొట్లు రాలి క్రింద పడ్డయ్ ★

